# మూడవ రోజుకు న్యాయవాదుల దీక్ష

**న్యాయవాదుల హత్యకు సిబిఐ విచారణకు ఆదేశించాలి**
**బార్ అసోసియేషన్ అధ్యక్షులు నికోడే రవీందర్**




ఆసిఫాబాద్ జిల్లా మార్చి03 (ప్రజాపాలన ప్రతినిధి): న్యాయవాదులపై దాడులు దిన దినం దేశంలో పెరిగిపోతున్నాయని రక్షణ కోసం చట్టం తీసుకురావాలని ఆసిఫాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నికోడే రవీందర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కోర్టు ఎదురుగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి మూడవ రోజుకు చేరుకున్నాయి. న్యాయవాద దంపతులు వామన్ రావు, నాగమణి, ల చిత్ర పటానికి పూలవమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నికోడే రవీందర్ మాట్లాడుతూ ఇటీవల పెద్దపెల్లి జిల్లాలోని మంథనిలో జరిగిన హైకోర్టు న్యాయవాదులైనా గట్టు వామన్ రావు దంపతుల హత్యను తీవ్రంగా ఖండిస్తున్నారు. న్యాయవాద దంపతులను నడిరోడ్డుపై వందల మంది చూస్తూ ఉండగానే హత్య చేసిన దుండగులపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి పర్యవేక్షణలో సిబిఐచే విచారణ జరిపించి న్యాయం చేయాలన్నారు. న్యాయం కోసం పనిచేస్తున్న న్యాయవాద దంపతులను నడిరోడ్డుపై హత్య చేయడం హేయమైన చర్య అని, ప్రభుత్వం వెంటనే న్యాయం కోసం ఫాస్ట్ ట్రాక్ ను ఏర్పాటు చేసి, ఈ కేసులో ఉన్న ఎంతటివారినైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మూడవ రోజు దీక్షలో కూర్చున్న న్యాయవాదులు ముక్తా సురేష్, శ్యామ్ కుమార్, విద్యాసాగర్, రమేష్, సీనియర్ న్యాయవాదులు ఆమ్టే శంభు, తాటి పెల్లి సురేష్, యం డి రాజి హైదర్, సతీష్ బాబు, వెంకటేశ్వర్లు, జగన్ మోహన్ రావు, తదితరులు ఉన్నారు,



## స్తంభంపల్లిలో పెద్దమ్మ కొలుపు ఉత్సవాలు ప్రారంభం

వెల్గటూర్, మార్చి 03 (ప్రజాపాలన ప్రతినిధి): వెల్గటూర్ మండలం స్తంభంపల్లిలో ముదిరాజుల ఇలవేల్పు పెద్దమ్మ కొలుపు ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా డప్పుల చప్పుళ్ళ మధ్య కుల సంఘం సభ్యులు ఇంటికి జోగి ఎత్తడం కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం నుంచి గ్రామ దేవత పోచమ్మ కు ఇంటింటి నుంచి బోనాలతో తరలి వెళ్లి మొక్కులు సమర్పించారు. గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పెద్దమ్మ దేవత ఉత్సవాలు నిర్వహించనున్నారు. ప్రతి ఐదేళ్లకోసారి నిర్వహించే ఈ ఈ వేడుకలు ముదిరాజ్ కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొంది.



## డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీల కరపత్రాలు విడుదల

ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి03 (ప్రజాపాలన ప్రతినిధి): జిల్లాలోని వాంకిడి మండలంలో భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 11, 12, 13, తేదీలలో కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని దానికి సంబంధించిన కబడ్డీ పోటీల కరపత్రా లను వాంకిడి సీఐ సుధాకర్, ఎస్సై రమేష్ ల చేతుల మీదుగా బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన స్ఫూర్తితో భగత్ సింగ్ గ్రౌండ్, ఇందిరా నగర్ లో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువకులు, విద్యార్థులు, చదువుతోపాటు ఆటలలో కూడా ముందు ఉండాలని, .యువతను ఉత్సాహపరిచే క్రీడా నైపుణ్యతను వెలికి తీసే కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ నాయకులను అభినందించారు. పోటీలలో ఇలాంటి ఆటంకాలు జరగకుండా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, జిల్లా ఉపాధ్యక్షుడు బొర్కుటే శ్యామ్ రావు, జంగు, లు పాల్గొన్నారు.

## వారం రోజుల్లోగా వైకుంఠధామం పనులు పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ భారతి హొళీ కేరి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 3, (ప్రజాపాలన ప్రతినిధి):జిల్లాలో వైకుంఠధామం పనులను సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో వారం రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భారతి హొళీ కేరి అన్నారు. బుధవారం రోజున జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి, పంచాయతీరాజ్ ఈ ఈ ప్రకాష్ తో కలిసి ఏ ఈలు, సంబంధిత అధికారులతో వైకుంఠధామం పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో ప్రజాప్రతినిధులు ముందుండి అధికారుల సమన్వయంతో పనులు త్వరగా పూర్తి చేయాలని, జరిగిన పనుల పురోగతిపై ప్రతిరోజు ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేయాలని పేర్కొన్నారు., పనుల లో నిర్లక్ష్యం వహించిన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లాలో మొత్తం 259 వైకుంఠ గ్రామాలు మంజూరు కాగా ఇప్పటివరకు 159 పనులు పూర్తి చేయడం జరిగిందని, 33 పనులు %శ్రీ% తుది దశలో ఉన్నాయని, వీటిని ఈ నెల 15వ తేదీలోగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. 60 పనులు రూఫ్ లీడ్ స్లాబ్ స్థాయిలో ఉన్నాయని, వీటిని ఈ నెల 22 వ తేదీలోగా పూర్తిచేయాలని తెలిపారు. 13 పనులు రూఫ్ లెవెల్లో స్థాయిలో ఉన్నాయని వీటిని ఈ నెలాఖరు వరకు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయా గ్రామ పంచాయతీలలో పనులను వారం రోజుల్లోగా పూర్తి చేయని యెడల సంబంధిత గ్రామ సర్పంచ్ లను విధుల నుండి తొలగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ మండల ఏ ఈ లు, సంబంధిత శాఖలఅధికారులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు మొండితోక



మధిరమార్చి 3 ప్రజా పాలనప్రతినిధి : మార్చి 11న జరగబోవు మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను, అలాగే మడుపల్లి పరిసరాల గ్రామాలకు తాత్కాలిక రహదారి నిర్మాణం ఏర్పాటు గురించి తగు సూచనలు చేశారు. మొండితోక జయకర్ మాట్లాడుతూ మధిర లో మహాశివరాత్రి జాతర కు ప్రత్యేకత ఉంది మధిరలో వేంచేసియున్న శ్రీ మృత్యుంజయ స్వామి దేవాలయం నదీ పరివాహక ప్రాంతం కావడం మరియు వైకుంఠధామం బస్సు స్టాండ్ రైల్వే స్టేషన్ రెండు ప్రక్క పక్కనే ఉంటాయి అలానే కాశీలో కూడా ఉంటుంది మధిర మినీ కాశీగా కీర్తించబడుతుంది మరియు సరిహద్దు ప్రాంతం కావడం చేత చుట్టుపక్కల గ్రామాల నుండి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు కాబట్టి కరోనా నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమం లో తెరాస జిల్లా నాయకులు మొండితోక జయాకర్, శీలం వెంకట రెడ్డి, సొసైటీ చైర్మన్ బిక్కి ప్రసాద్, శివాలయం చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరావు, కరివేద సుధాకర్, తొగరు ఓంకార్, మేడికొండ కిరణ్ తదితరులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయవాదుల రిలే దీక్షకు"సిపిఎం పార్టీ"మద్దతు

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లూరి లోకేష్**




ఆసిఫాబాద్ జిల్లా మార్చి03 (ప్రజాపాలన ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని కోర్టు ఎదుట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షకు మద్దతుగా"సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అల్లూరి లోకేష్" బుధవారం దీక్షా శిబిరంలో న్యాయవాదులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అల్లూరి లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నాయని, న్యాయస్థానం ద్వారా సామాన్య ప్రజలకు రక్షణ కల్పిస్తున్న న్యాయవాదులకే రక్షణ లేకుండా పోయిందన్నారు. ఇటీవల పెద్దపెల్లి జిల్లా లో హైకోర్టు న్యాయవాదులైన గట్టు వామన్ రావు, నాగమణి, దంపతుల హత్య ఘటన ఉదాహరణ అని, ఇలాంటివి ఎన్నో జరిగిన, ఇప్పటివరకు ఎలాంటి రక్షణ చట్టాలు లేవన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయవాదులకు రక్షణ చట్టం తేవాలని,అదేవిధంగా వామన్ రావు, దంపతుల పై జరిగిన హత్యపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి దోషులను వెంటనే శిక్షించాలన్నారు. హత్యకు సంబంధం ఉన్న అధికార పార్టీ నేతల పై, అధికారులపై, హత్యానేరం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మూడవ రోజు రిలే నిరాహార దీక్షలో కూర్చున్నవారు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నీకోడే రవీందర్, న్యాయవాదులు ముక్తా సురేష్, శ్యామ్ కుమార్, విద్యాసాగర్, రమేష్, తదితరులు ఉన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి:జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు



ఆసిఫాబాద్ జిల్లా మార్చి03 (ప్రజాపాలన ప్రతినిధి): 2020, 21, సంవత్సరానికి గాను ధాన్యం సేకరణ విషయంలో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సంబంధిత శాఖ అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనములో ధాన్యం సేకరణ ముందస్తు చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ అధికారుల నివేదిక ప్రకారం ఈసారి దాదాపుగా 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని, ఇందుకు అనుగుణంగా సంబంధిత శాఖల అధికారులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గన్ని సంచులు, టార్పాలిన్లు, అందుబాటులో ఉంచుకోవాలి తెలిపారు. కోవిడ్ వైరస్ వ్యాప్తికి నియంత్రణ కోసం ప్రతి ఒక్కరు మాస్కు ధరించి సామాజిక దూరం పాటించేలా చర్యలు తీసుకోవడంతో పాటు తరచూ చేతులు శుభ్రం చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. శానిటైజర్, అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వైరస్ నియంత్రణ చర్యలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవి సమీపిస్తున్నందున త్రాగునీరు, టెంటు, సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేంద్ర రెడ్డి ఎన్నికల ప్రచారం



మధిర మార్చి 3ప్రజా పాలన ప్రతినిది : మధిరలో %ఎశ్రీఒ% ఎన్నికల ప్రచారములో బాగంగా బీజేపీ %ఎశ్రీఒ% అభ్యర్థి శ్రీ గుజ్జుల ప్రేమేంద్రరెడ్డి గారు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కొండపల్లి శ్రీధర్ రెడ్డి గారు, మరియు బీజేపీ జిల్లా అధ్యక్షులు, గల్లా సత్యనారాయణ గారు, జిల్లా, రాష్ట్ర నేతలు ఈ రోజు మధిర లో ప్రభుత్వ, కార్యాలయాలు, వ్యాపార సంస్థల ప్రతినిధులు, మరియు విద్యాసంస్థల, ప్రతినిధులను కలసి %ఎశ్రీఒ% ఎన్నికలో బీజేపీ అభ్యర్థి కి. మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని, రాష్ట్ర ప్రభుత్య నియంతృత్య పోకడలను, ఎప్పటికి అప్పుడు, ప్రజల పక్షాన ప్రశ్నించే ఏకైక పార్టీ బీజేపీ అనీ, నిరంతరము ప్రజా సమస్యలపై పోరాడుతూ, విద్యార్థుల కోసం, ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్య వైఫల్యాలను ఎండగడుతున్న, మన నేత శ్రీ గుజ్జుల ప్రేమేంద్రరెడ్డి గారిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేయటము జరిగింది, ఈ కార్యక్రమములో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలువేరు సాంబశివరావు,రాష్ట్ర నాయకులు ఈగ మల్లేశం, బీజేపీ జిల్లా కార్యదర్శి, మార్సకట్ల స్వర్ణకార్, మధిర అసెంబ్లీ కన్వీనర్, జ్వాలా నరసింహారావు, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు, కుంచం కృష్ణారావు, జిల్లా ఉపాధ్యక్షుడు, వేణుగోపాల రెడ్డి, సీనియర్ నాయకులు, %జూ% విజయరాజు, రురల్ మండల అధ్యక్షులు, %+% శేఖర్ రెడ్డి, ఎరుపాలెం మండల అధ్యక్షుడు %వీ% శ్రీనివాసరావు, %=% నాగేశ్వరావు, %వీ% సాయిరామ్, %ూ% నాగేంద్రబాబు, %దీ% రామకృష్ణ, బీజేపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గున్నారు,

# బండి సంజయ్.. హైదరాబాద్‌కు ఐటీఐఆర్ తెచ్చే దమ్ముందా:కేటీఆర్

**(మొదటి పేజీ తరువాయి)**

మంత్రికి విజ్ఞప్తులు తమ ప్రభుత్వం తరఫున స్వయంగా తానే అందించానని కేటీఆర్ తెలిపారు. అయినా కేంద్ర ప్రభుత్వం నుంచి ఉలుకు పలుకు లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయాల్సిన ఐటీఐఆర్ అమలు కాకపోవడానికి తెలంగాణ ప్రభుత్వమే కారణం అనడం విచిత్రం, విడ్డూరం, పచ్చి అబద్దం అన్నారు.

కర్ణాటకలో ఐటీఐఆర్ ఆగడానికి కేసీఆర్ కారణమా?

ఒక్క తెలంగాణలోనే కాదు ఐటీఐఆర్ మంజూరైన ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, ఒరిస్సా రాష్ట్రాల్లో కూడా ఆ ప్రాజెక్ట్ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు అన్న సంగతి తెలియకపోవడం తెలంగాణ బీజేపీ అధ్యక్షుని అజ్ఞానాన్ని సూచిస్తుందన్నారు. అటు కేంద్రంలో ఇటు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంలో బీజేపీ అధికారంలో ఉన్నప్పటికీ బెంగళూరు ఐటీఐఆర్ ప్రాజెక్టులో ఒక తట్టెడు మట్టి కూడా తీయలేదన్న వాస్తవం గ్రహించాలన్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాలో కూడా ఐటీఐఆర్ మొదలు కాకపోవడానికి కూడా కారణం కేసీఆర్ ప్రభుత్వమేనా అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఐటీఐఆర్ ప్రాజెక్టు ముందుకు సాగకపోవడనికి ప్రధాన కారణం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అని ముందుగా ఆ విషయాన్ని గుర్తించాలన్నారు.

దేశ వ్యాప్తంగా ఐటీఐఆర్‌ను మూలన పడేసింది బీజేపీ కాదా

మీ కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ అనేక పర్యాయాలు ఐటీఐఆర్ ప్రాజెక్టును కొనసాగించే ఉద్దేశం లేదు అని బహిరంగ ప్రకటనలు చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. కళ్ళ ముందు స్పష్టంగా కనిపిస్తున్న వాస్తవాలను దాచిపెట్టి, రాష్ట్ర ప్రభుత్వం మీద అబాండాలు వేయడానికి సిగ్గనిపించడం లేదా? కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిష్క్రియాపరత్వం, అసమర్థత, ఐటీ రంగం అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేకపోవడమే దేశ వ్యాప్తంగా ఐటీఐఆర్ ప్రాజెక్ట్ మూలన పడటానికి ప్రధాన కారణం అన్నారు. దానిని కప్పిపుచ్చుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం మీద నెపం మోపడం దుర్మార్గమైన చర్య అన్నారు. అటు ఐటీఐఆర్ ఉసురు తీసింది మీ పార్టీ, కేంద్రంలోని మీ ప్రభుత్వం కాగా ఇక్కడ ఉత్తరాల పేరుతో డ్రామాలు ఆడుతుందీ మళ్లా మీరే అని మంత్రి కేటీఆర్ ఘాటుగా స్పందించారు.

నిరుద్యోగుల ఆశలపై కేంద్రం నీళు చల్లింది

గత ఐదేళ్ల పాలనలో ఐటీరంగ అభివృద్ధికి కేంద్రం ఒక్కటంటే ఒక్క కొత్త పథకాన్ని కూడా ప్రకటించకుండా భారతదేశ ఐటీ రంగంపై సమ్మెట పోటు వేసింది నిజం కాదా అని కేటీఆర్ అన్నారు. ఐటీఐఆర్ వస్తే కొత్తగా కొలువులు వస్తాయని యువకులు, నిరుద్యోగులు పెట్టుకున్న కోటి ఆశలపై నీళ్లు చల్లింది కేంద్ర ప్రభుత్వంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అని ఈ విషయం తెలంగాణలోని ప్రతి ఒక్క విద్యావంతునికి తెలుసన్నారు.

తెలంగాణ ప్రభుత్వం నుంచి సరైన నివేదికలు లేకపోవడం వల్లే ఐటీఐఆర్ ప్రాజెక్టు ఆగిందంటున్న ఎంపీ బండి సంజయ్ కళ్ళు ఉన్న నిజాలు చూడాలేని గుడ్డివాడి లాంటివాడన్నారు. వాస్తవాలను దాచిపెట్టి, నిస్సిగ్గుగా అబద్ధాలు చెబుతూ హైదరాబాద్ ఐటీఐఆర్ ప్రాజెక్ట్ రాకపోవడానికి రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేయడం "ఉల్టా చోర్ కోత్వాల్ కో డాంటే" అన్నట్టుగా ఉందన్నారు. బండి సంజయ్ చేతనైతే ఐటీఐఆర్‌కి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక స్పష్టమైన ప్రకటన చేయించాలన్నారు. కేవలం హైదరాబాద్ మీడియాలో ప్రచారం కోసం లేఖలు కాకుండా కేంద్రం నుంచి ఐటీఐఆర్ కు సంబంధించి ఒక ప్రకటన లేదా స్పష్టత ఇప్పించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

2014 నుంచి రాసిన లేఖలు, డీపీఆర్ ఇచ్చేందుకు సిద్ధం..

తెలంగాణ ప్రభుత్వం 2014 నుంచి రాసిన లేఖలతో పాటు ఇచ్చిన డీపీఆర్ లన్నింటిని ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, దమ్ముంటే వెంటనే కేంద్ర ప్రభుత్వంతో ఐటీఐఆర్ ప్రాజెక్టు లేదా ఐటీఐఆర్‌కు సమానమైన ఇతర ప్రాజెక్టని హైదరాబాద్ కి ప్రత్యేకంగా తీసుకురావాలన్నారు. అటు సొంత పార్టీని, సొంత ప్రభుత్వాన్ని అడిగే ధైర్యం లేక కేవలం అసత్యాలు, అబద్ధాలతో తెలంగాణ ప్రజలను మోసం చేయాలని చూసే బండి సంజయ్ ప్రయత్నాలు ఎన్నడు సఫలం కావన్నారు.

# యాదాద్రికి సీఎం కేసీఆర్

**(మొదటి పేజీ తరువాయి)**

వాహనాలకు పార్కింగ్ సౌలభ్యం కల్పించామని అధికారులు తెలిపారు. ఫిబ్రవరి మొదటి వారంలో యాదాద్రిని పున:ప్రారంభించాలని సీఎం కేసీఆర్ మొదట అనుకున్నా... అనుకోని కారణాల వల్ల యాదాద్రి పున: ప్రారంభం వాయిదా పడింది. గురువారం సీఎం పర్యటన తరువాత ఎప్పుడు గుడిని ప్రారంభించే విషయం కూడా బయటకి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. గురువారం సీఎం యాదాద్రి పర్యటన తరువాత దీనికి సంబంధించిన విషయాలు అన్ని సీఎం కేసీఆర్, చినజీయర్ స్వామిని సంప్రదించి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఘట్ కేసర్ వరకు ఉన్న ఎంఎంటీఎస్ ట్రైన్‌ను యాదాద్రి వరకు పొడిగించేందుకు కేంద్ర రైల్వే శాఖ అనుమతి ఇచ్చింది. యాదాద్రి గుట్ట కింది నుంచి ఆలయం దగ్గరకు ఫ్రీ ఆర్టీసీ బస్సు సర్వీసులు కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నామని అధికారులు తెలిపారు. ప్రత్యేకంగా మూడు హెలిప్యాడ్‌లు కూడా మీద ఏర్పాటు చేసామన్నారు యాదాద్రి అధికారులు. సీఎం పర్యటన తరువాత యాదాద్రి ఆలయ పున: ప్రారంభ తేదీ ప్రకటించే అవకాశం ఉంది.

# ఎమ్మెల్సీ అభ్యర్థి సురభి వాణిదేవికి మద్దతుగా...

# రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డ్ చైర్మన్ రాగం సుజాత యాదవ్ ప్రచారం





శేరిలింగంపల్లి, మార్చి 4 ప్రజాపాలన ప్రతినిధి : శేరిలింగంపల్లి డివిజన్ పరిధి పాపిరెడ్డి కాలనీలో పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా ఉమ్మడి హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్ నగర్ జిల్లాల టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సురభి వాణి దేవికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా మోడల్ స్కూల్, పాపిరెడ్డి కాలనీ, మైత్రి మోడల్ స్కూల్, గిడ్డంగి, లింగంపల్లిలలో పట్టభద్రులకు కరపత్రం అందచేసి మాట్లాడుతూ.. విద్యావంతులుగా విద్యావంతురాలికే పట్టం కడదాం అని , రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి శ్రీమతి.సురభి వాణి దేవి గెలుపుకు కృషి చేసే విధంగా పని చేయాలన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగ నియామకాలు,చేపట్టిన అభివృద్ధిని ప్రతిఒక్క పట్టభద్రులకు తెలిపి, వారిని స్వయంగా కలిసి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం రానున్న 15రోజులు ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలాగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఎంఎల్సీ అభ్యర్థి సురభి వాణిదేవిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డ్ చైర్మన్ రాగం సుజాత యాదవ్ ప్రిన్సిపల్ పి. రత్నకుమారికి, స్కూల్ ఉపాధ్యాయులకు కరపత్రం అందజేసి ఓటు అడగటం జరిగింది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ యువనాయకులు రాగం అనిరుద్ యాదవ్, కె.రమేష్, పట్లోళ్ల నర్సింహా రెడ్డి, గణపురం రవీందర్, అలి, గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. శేరిలింగంపల్లి, ప్రజాపాలన : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సభ్యత్వ నమోదు పుస్తకాలను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే %డ% ప్రభుత్వ విప్ అరికెపుడి గాంధీకి శేరిలింగంపల్లి డివిజన్ యువ నాయకులు రాగం అనిరుద్ యాదవ్ అందించటం జరిగింది. ఈ సందర్భంగా యువ నాయకులు రాగం అనిరుద్ యాదవ్ ఇప్పటి వరకు క్రియాశీల సభ్యత్వాలు 1200, సాధారణ సభ్యత్వాలు 1800 వరకు మొత్తం 4000 చేసామని ఇంకా వెయ్యి సభ్యత్వాలు వరకు చేసేవి ఉన్నాయని ఎమ్మెల్యేకి తెలపటం జరిగింది

## మడుపల్లిలో ఖననం చేసిన యువతి శవానికి పోస్టుమార్టం



మధిరమార్చి 4 ప్రజా పాలన ప్రతినిధి పూడ్చిన శవాన్ని బయటకు తీస్తున్న సిబ్బంది.లిమదుపల్లి ఎస్సీ కాలనీలో అనుమానాస్పద స్థితిలో తన కూతురు మరణించిందని తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుపై శ్మశానవాటికలో పూడ్చిపెట్టిన పూజిత అనే యువతి మృతదేహాన్ని రూరల్ ఎస్సై రమేష్ కుమార్, తహసీల్దార్ సైదులు, డాక్టర్ శ్రావణ్, శ్రీనివాస్ సమక్షంలో బయటకు తీయించి పోస్టుమార్టం చేయించారు.

## కదిలిన క్యాడర్... మార్మోగిన ప్రచారం

ఖమ్మం (ప్రజాపాలన ప్రతినిధి) మార్చి 3 :ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆరెస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం నగరం లో ముమ్మర ప్రచారాలు నిర్వహిస్తున్నారు.40 వ డివిజన్ లో పార్టీ నేతలు.కార్యకర్తలు ఇంటింటికి తిరిగి పల్లా కు ఓటు వేయాలని అభ్యర్తించారు. డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలో ప్రచారాలు నిర్వహించారు.కార్యక్రమం లో కార్పొరేటర్ నీలం జయమ్మ కృష్ణ .నాయకులు గజ్జల వెంకన్న .బాశెట్టి ఫణికృష్ణ .వెంకటేశ్వర్లు. సురేష్ .రాజశేఖర్ కె వెంకన్న .జాగిని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ అభ్యర్థి సురభి వాణి దేవిని భారీ మెజారిటీతో గెలిపించాలి

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా మార్చ్ 03 ( ప్రజాపాలన ప్రతినిధి ) : టిఆర్ఎస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సురభి వాణి దేవిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కోరారు. బుధవారం మున్సిపల్ పరిధిలో గల పలు వార్డులలోని శివారెడ్డిపేట్ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల, అనంతగిరిపల్లిలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ మైనారిటీ బాలికల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. అనంతరం రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ధారూర్ మండలానికి చెందిన ఎబ్బనూరు పాండును మహావీర్ ఆసుపత్రిలో పరామర్శించారు. కొండా బాలకృష్ణా రెడ్డి గార్డెన్ ముందు యాక్సిడెంట్ జరిగిన వ్యక్తికి నాడి పరీక్ష చేసి, సిపిఆర్ (చాతి పై వత్తటం) నిర్వహించగా నాడి యధావిధిగా కొట్టుకోవడం ప్రారంభమయ్యింది. వెంటనే ఆటోలో హాస్పిటల్ కు తరలించారు. మహవీర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ధారూర్ మండలం ఎబ్బనూర్ గ్రామానికి చెందిన పాండును జిల్లా ఇంఛార్జి జహంగీర్ పాష, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేష్ కుమార్ లతో కలిసి పరామర్శించారు. స్వయంగా వైద్యులైన ఎమ్మెల్యే పాండు ఆరోగ్య పరిస్థితిని పరీక్షించారు. ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని చెప్పారు. అనంతరం హాస్పిటల్ డాక్టర్ లతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్ళపల్లి రమేష్ కుమార్ లు పాల్గొన్నారు.

# ముఖ్యనేతలతో మంత్రి బేటీ



ఖమ్మం, మార్చి 3 (ప్రజాపాలన ప్రతినిధి) : ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ల్లో అధికార రియారెస్ పార్టీ విజయం కోసం ఆ పార్టీ నేతలు ప్రజాప్రతినిధులు టీమ్ వర్క్ చేస్తున్నారు.అందులోభాగంగానే రవాణ శాఖ రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బుధవారం ఖమ్మం నగరం లోని పార్టీ కార్యాలయంలో ముఖ్యనేతలతో బేటీ అయ్యారు కార్యాలయ ఇన్చార్జ్ ఆర్జేసీ కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశం లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాల పై చర్చించారు అభ్యర్థి పల్లా రాజేశ్వర రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మంత్రి అజయ్ అన్నారు. ఎన్నికల తేది సమీపిస్తున్నందున పార్టీ నాయకులు. కార్యకర్తలు సమిష్టిగా కృషిచేయలని కోరారు. ఖమ్మం నగరం లోని కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి పల్లా సతీమణి పల్లా నీలిమ మాట్లాడుతు గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. సమావేశంలో మేయర్ పాపాలాల్ . సుడా చైర్మన్ విజయ్. డీసీసీబీ చైర్మన్ నాగభూషణం. టి ఎస్ పి ఎస్ సి సభ్యురాలు బాణోత్ చంద్రావతి . గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఖమర్. డిప్యూటీ మేయర్ బత్తుల మురళి తదితరులు పాల్గొన్నారు...

## టిఆర్ఎస్ అభ్యర్థి సురభీ వాణిదేవిని భారీ మేజార్టీతో గెలిపించాలి

### కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి సురభీ వాణిదేవిని భారీ మేజార్టీతో గెలిపించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం జీడిమెట్ల డివిజన్ పరిధికి నియమించిన బూత్ స్థాయి ఇంచార్జిలతో కుత్బుల్లాపూర్ గ్రామంలోని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కె.ఎం.ప్రతాప్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనతో పాటు టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కె.ఎం.ప్రతాప్‌లు పాల్గొని మాట్లాడారు. సీఎం కెసిఆర్ బలపరిచిన టిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వాణిదేవి గెలుపుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ప్రతి పట్టభద్రున్ని కలిసి పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల హెచ్ఎంటీ ఎంప్లాయిస్ పట్టభద్రులను కలిసి టిఆర్ఎస్ అభ్యర్థి సురభి వాణిదేవికి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం కరపత్రాలను వారికి అందజేసి ఓటును ఎలా వేయాలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎంటి ఓటర్లు సురభి వాణిదేవికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్టలో....

ఈ నెల 14న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా బుధవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సోమయ్యనగర్‌లో నర్సింహారెడ్డి కుటుంబ సభ్యులను స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సురభి వాణిదేవికి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, సతీష్, మనోజ్, శ్రీనివాస్, నగేష్, చిన్న సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పల్లా రాజేశ్వర్ రెడ్డి ని గెలిపించాలి:కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మి

మధిర, మార్చి4 ప్రజా పాలన ప్రతినిధి : రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో పోటీ చేస్తున్న ఖమ్మం వరంగల్ నల్లగొండ పట్టభద్రుల టిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని 21 వ వార్డు కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మి కోరారు. బుధవారం ఆమె పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి, పట్టభద్రులు కలిసి ఓట్లు అడిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగిందన్నారు. బంగారు తెలంగాణ గా తీర్చిదిద్దుతున్న కెసిఆర్ ప్రభుత్వానికి మద్దతు పల్లా రాజేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. తెలిపి ఆమె వెంట టిఆర్ఎస్ నాయకులు ఎర్రగుంట రమేష్ పవన్ సాయి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ట్రైకార్ ద్వారా లబ్ది పొందేందుకు అవకాశం

### జిల్లా గిరిజన ఆర్థిక సహకార సంస్థ అధికారి కోటాజీ



వికారాబాద్ జిల్లా మార్చ్ 03 ( ప్రజాపాలన ప్రతినిధి ) : ట్రైకార్ ( జిల్లా గిరిజన ఆర్థిక సహకార సంస్థ పథకం ) ద్వారా లబ్ది పొందేందుకు గడువు పొడిగించబడినదని జిల్లా ట్రైకార్ అధికారి కోటాజీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లా గిరిజన ఆర్థిక సహకార సంస్థ వికారాబాద్ జిల్లా ద్వారా గ్రామీణ పట్టణ ప్రాంత గిరిజనులకు 2020-21 సంవత్సరానికి గాను (213) యూనిట్లకు దరఖాస్తు చేసుకునే గడువు పొడిగించనైనదని వివరించారు. గిరిజనులకు వ్యవసాయ సంబంధ పశు సంవర్ధక చిన్న నీటి పారుదల చిరు వ్యాపారం మొదలగు పథకముల కొరకు జిల్లా గిరిజన ఆర్థిక సహకార సంస్థ పథకం (ట్రై కార్ ) ద్వారా లబ్ది పొందుటకుగాను ఆన్ లైన్ %షఝఝ్ంశీఎఎం. ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% ద్వారా 28 ఫిబ్రవరి 2021 నుండి 15 మార్చ్ 2021 వరకు పొడిగించడం జరిగిందని పేర్కొన్నారు. కావున అర్హులైన గిరిజన లబ్దిదారులు 15 మార్చ్ 2021 వరకు దారఖాస్తు చేసుకోగలరని కోరారు.

## వామపక్షాలు బలపరచిన ఎం ఎల్ సీ అభ్యర్థి జయసారధిరెడ్డి గారి విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ సీపీఎం నాయకులు ఎన్నికల ప్రచారం



మధిర, మార్చి 4 ప్రజాపాలన ప్రతినిధి : మధిర పట్టణంలో మరియు మండలంలోని పలుగ్రామాలలో సిపిఐ సీపీఎం నాయకులు కార్యర్తలు మార్చి 14 వ తారీకు న జరగబోయే ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలలో జయసారధిరెడ్డి గారికి తమ అమూల్య మైన ఓటును మొదటి ప్రాధాన్యత ఓటు గా ఇవ్వాలి అని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా బెజవాడ రవి, శీలం నరసింహారావు, మందా సైదులు, ఊట్ల కొండ మాట్లాడుతూ రాబోయే %మీాజ% ఎన్నికలలో పట్టభద్రులైన రైతు బిడ్డలు, నిరుద్యోగులు, ఉద్యోగ ఉపాధ్యాయులు, అందరూ ఏకమై కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కినందుకు, అందరూ కలసి కట్టుగా ఒకే మాటగా జయసారధిరెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించి కెసిఆర్ గారి కళ్ళు భూమి మీదకు వచ్చేవిధంగా బుద్ధిచెప్పాలని పట్టభద్రులను కోరినారు ఈ ప్రచారంలో మురళి, చెరుకూరి వెంకటేశ్వరరావు, రాధాకృష్ణ , మొదలగువారు పాల్గొన్నారు.

## మైలారం సీఈఓ మాక్బుల్‌కు నివాళి



మధిర, మార్చి 4 ప్రజా పాలన ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా ,ఇబ్రహీంపట్నం మండలం ,రాచకొండదండు మైలారం సీఈఓ మాక్బుల్ గారు ఆత్మహత్య చేసుకుని మరణించడం పట్ల బుధవారం నాడు మధిర %ఖీాజూ% కార్యాలయంలో జరిగిన సంతాప సభలో %ఖీాజూ% మధిర, %ూాజూ% సిద్దినేని గూడెం, దెందుకూరు ,మోటామర్రి, కలకోట ల సీఈఓ గార్లు మరియు సిబ్బంది పాల్గొని సంతాపం తెలుపుతూ ఆయన ఆత్మకి శాంతి కలగాలని కోరారు అలానే వారి కుటుంబ సభ్యులకు ఖమ్మం జిల్లా సహకార సంఘాల సిబ్బంది ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో లని సహకార సంఘం ఉద్యోగులు తీవ్రమైన ఒత్తిడి తో విధులు నిర్వహిస్తున్నారు ఇలాంటి పరిస్థితుల్లో కొందరు ఉద్యోగులు ఆత్మహత్యలకు ఇలాంటి ఒత్తిడులను తట్టుకొని ధైర్యంగా ఉండాలి కానీ తనువు చాలించిన కూడదు అని అన్నాడు వీటివల్ల వారి కుటుంబ సభ్యులు వీధిన పడతాడు అని అన్నారు వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో విప్ప శ్రీనివాసరావు దామా శ్రీనివాసరావు నెలకు టి వెంకటేశ్వరరావు చిట్టి మోడల్ వెంకటేశ్వరరావు వనమా మల్లికార్జున్ పబ్బతి సుబ్బారావు సిబ్బంది పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| శైలజ | - | శేర్లింగంపల్లి | - | 8919627871 |
| సత్య కిషోర్ | - | సిద్దిపేట | - | 6309723472 |

